# పాలకుర్తి వాణి

మన పల్లె.. మన ముచ్చట్లు

సంపుటి : 01 | సంచిక : 14 | 17.09.2025 | బుధవారం | పేజీలు : 02



WANTED విలేకరులు కావలెను

పాలకుర్తి వాణి దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, మండల విలేకరులు కావలెను. తెలుగు భాషపై పట్టు, ప్రజా సమస్యలు, సమకాలీన రాజకీయాలపై అవగాహన ఉండి.. రాయలగ వారికి ఇదే మా ఆహ్వానం..

9866366702, 9963261745






# పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

- ప్రజలతో మమేకమై ఉండాలి
- టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి
- కొడకండ్ల కాంగ్రెస్ నాయకులతో సమీక్ష సమావేశం
- కాంగ్రెస్ శ్రేణులకు దిశ నిర్దేశం



**పాలకుర్తి వాణి, పాలకుర్తి టౌన్ :**

కాంగ్రెస్ బలోపేతానికి పార్టీ శ్రేణులు కృషి చేయాలని, ప్రజలతో మమేకమై ఉండాలని టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్, కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గం ఇన్చార్జి ఝాన్సీ రాజేందర్ రెడ్డి అన్నారు.పాలకుర్తి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కొడకండ్ల మండలానికి చెందిన ముఖ్య నాయకులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డి అధ్యక్షత వహించి, నాయకులకు దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా ఝాన్సి రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామ స్థాయిలో పార్టీ బలోపేతం చేయడం అత్యంత అవసరమని పేర్కొన్నారు. ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కార్యకలాపాలు చురుకుగా జరిగేలా చూడాలని అన్నారు. ప్రజల సమస్యలను నేరుగా విని వాటి పరిష్కారానికి కృషి చేయాలని తెలిపారు. ప్రజలతో ఎల్లప్పుడూ మమేకమై ఉంటేనే పార్టీపై విశ్వాసం పెరుగుతుంది అని తెలిపారు.ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ శక్తివంతంగా నిలవాలని, అందుకు క్లస్టర్ కోఆర్డినేటర్లు, గ్రామ అధ్యక్షులు సమన్వయంతో పని చేయాలని అన్నారు. పార్టీ నిర్ణయాలు, పథకాలు ప్రజలకు చేరేలా కృషి చేయాలని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో పార్టీ బలపడటమే మనందరి లక్ష్యం అని దిశానిర్దేశం చేశారు.ఈ సమావేశంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, యూత్ కాంగ్రెస్ నియోజవర్గం అధ్యక్షుడు రాజేష్ నాయక్, పార్టీ అధ్యక్షుడు సురేష్ నాయక్, కాంగ్రెస్ నాయకులు దేశగాని నాగరాజు, సాయికుమార్, మండల అధ్యక్షులు, మండల కోఆర్డినేటర్స్, మండల కాంగ్రెస్ నాయకులు, క్లస్టర్ కోఆర్డినేటర్లు, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు, మహిళా నాయకులు, యువనేతలు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్‌రెడ్డిని కలిసిన వరంగల్ ఎంపీ కావ్య



**పాలకుర్తి వాణి, హైదరాబాద్ :** హైదరాబాదులో సీఎం రేవంత్ రెడ్డిని మంగళవారం వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కాజీపేట రైల్వే స్టేషన్ ఎదుట నూతన మల్టీ మోడల్ ఆర్టీసీ బస్టాండ్ నిర్మాణం నిర్మాణానికి త్వరితగతిన చర్యలు తీసుకోవాలని ఎంపీ డాక్టర్ కడియం కావ్య సీఎం రేవంత్ రెడ్డిని కోరారు. భూపాలపల్లిలో రైల్వే స్టేషన్ ఏర్పాటు, భూపాలపల్లిని హసన్‌పర్తి రోడ్ లేదా భూపాలపల్లి జిల్లాకు దగ్గరగా ఉన్న ఉప్పల్, కమలాపూర్ రైల్వే స్టేషన్‌లకు అనుసంధానించే కొత్త రైల్వే లైన్ నిర్మాణంతో ప్రజా ప్రయోజనంతో పాటు ప్రాంతీయ అభివృద్ధి జరుగుతుందన్నారు. ఇప్పటికే విషయాన్ని కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని మరోసారి రాష్ట్ర ప్రభుత్వం తరపున కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకురావాలని సీఎం ని కోరారు. వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో పలు అభివృద్ధి పనులపై సీఎం రేవంత్ రెడ్డి తో చర్చించారు.



## లక్ష గాంధీజీ విగ్రహాల ప్రదర్శన పోస్టర్ ఆవిష్కరణ

**పాలకుర్తి వాణి, పాలకుర్తి టౌన్ :** ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మహాత్మా గాంధీ లక్ష విగ్రహాల ప్రదర్శన పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. శాసనసభ్యురాలు యశస్విని రెడ్డి, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డి పాల్గొని పోస్టర్‌ను ఆవిష్కరించారు. గ్లోబల్ గాంధీ ఫెడరేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ, అక్టోబర్ 10, 11, 12, 13 తేదీలలో హైదరాబాద్ LB స్టేడియంలో జరగబోయే మహాత్మా గాంధీ జాతీయ సుస్థిర విజ్ఞాన సదస్సు, స్వదేశీ మేళా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రావాలని ఆహ్వానించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మహాత్మా గాంధీ చూపిన అహింసా మార్గం, సత్యం, సమానత్వం ఈనాటి సమాజానికి అత్యంత అవసరమన్నారు. కొత్త తరానికి ఆయన ఆలోచనలు, జీవన విధానాన్ని పరిచయం చేయడం ఎంతో గొప్పదన్నారు. ఝాన్సి రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ..గాంధీజీ విగ్రహాల ప్రదర్శన ద్వారా ప్రతి ఇంటికీ, ప్రతి మనసుకీ శాంతి, గాంధేయం చేరుతుందన్నారు. డాక్టర్ పులి అనిల్ ఏఐసీసీ కోఆర్డినేటర్ , సాగర్ చెలిమల్ల, ఉమ్మడి వరంగల్ జిల్లా యూత్ వింగ్ ప్రెసిడెంట్ రాజేందర్ రెడ్డి, గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ చైర్మన్ పసులాది ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.




పర్యావరణాన్ని సంరక్షించుకోవాలి 2

# ఆయిల్ పామ్ ప్యాక్టరీ ఓపెనింగ్ కి ఏర్పాట్లు



**పాలకుర్తి వాణి, హనుమకొండ :** రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా త్వరలో సిద్దిపేటలో ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ఓపెనింగ్ ఉంటుందని తెలంగాణ స్టేట్ ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవ రెడ్డి అన్నారు. నంగనూరు మండలం నర్మెట్ట గ్రామంలో దాదాపు రూ.300 కోట్ల ఖర్చు తో నిర్మాణం అవుతున్న ఈ ఆయిల్ పామ్ తయారీ పరిశ్రమ ప్రారంభోత్సవానికి సిద్ధమైందన్నారు. ఈ సందర్భంగా అయిల్ ఫెడ్ స్టేట్ చైర్మన్ జంగా రాఘవ రెడ్డి మాట్లాడుతూ... ప్యాక్టరీ పనులు పూర్తి అయ్యాయని, ఆయిల్ పామ్ రైతుల కు ఫ్యాక్టరీ ని అందుబాటులో కి తెచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ముఖ్య మంత్రి, మంత్రుల ప్రారంభించనున్నట్లు జంగా రాఘవ రెడ్డి తెలిపారు. చైర్మన్ వెంట ఆయిల్ ఫెడ్ అధికారులు, ప్రాజెక్ట్ మేనేజర్ శ్రీకాంత్ రెడ్డి, ప్యాక్టరీ ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు.



## పర్యావరణాన్ని సంరక్షించుకోవాలి

■ **ఇంచార్జి కలెక్టర్ పింకేష్ కుమార్**

**పాలకుర్తి వాణి, జనగామ ప్రతినిధి :** ప్రపంచ ఓజోన్ దినోత్సవం సందర్భంగా పర్యావరణ పరిరక్షణ, భవిష్యత్ తరాల కోసం వాతావరణ సమతుల్యతను కాపాడుకోవాల్సిన అవసరాన్ని తెలియజేస్తూ అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. కాలుష్యాన్ని తగ్గించడం, వనరులను ఆదా చేయడం, పర్యావరణాన్ని సంరక్షించడం మనందరి బాధ్యత అని దీనిలోప్రతిబింబింపజేశారు.డీసీపీ రాజా మహేంద్రనాయక్, ఆర్డిఓ లు, డిహెచ్ఓ లు, పర్యావరణ పరిరక్షణ బ్రాండ్ అంబాసిడర్ గౌసియా బేగం, ఇంచార్జి కలెక్టర్ పింకేష్ కుమార్ తో కలిసి ఓజోన్ దినోత్సవ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, ఓజోన్ పొర హానికరమైన అల్ట్రావయలెట్ కిరణాల నుండి రక్షణనిచ్చే సహజ కవచం అని గుర్తుచేశారు. ముఖ్యంగా క్లోరో ఫ్లోరో కార్బన్లు (CFCs) వంటి రసాయనాలు ఫ్రిజ్ లు, ఎయిర్ కండీషనర్లు, ఏరోసాల్స్ ద్వారా వాతావరణంలోకి వెళ్లి ఓజోన్ పొరను దెబ్బతీస్తాయని వివరించారు. అందువల్ల CFCల వినియోగాన్ని తగ్గించడం మరియు వాటి స్థానంలో పర్యావరణ హితమైన ప్రత్యామ్నాయాలను వాడడం అత్యంత అవసరమని సూచించారు.ప్రతి ఒక్కరూ తమ వంతుగా పాటించాల్సిన పద్ధతుల గురించి ప్రస్తావించారు.CFCలు లను విడుదల చేసే పరికరాలపట్ల అవగాహన కలిగి ఉండి, వాటి వినియోగాన్ని తగ్గించడాన్ని బాధ్యత గా స్వీకరించాలని ఇంచార్జి కలెక్టర్ పింకేశ్ కుమార్ అన్నారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని పర్యావరణ పరిరక్షణ పట్ల తమ కట్టుబాటును వ్యక్తం చేశారు.జనగామ జిల్లా లోని పాఠశాలలు, ర్యాలీ, వ్యాసరచన పోటీలు, డ్రాయింగ్ పోటీలను నిర్వహించి స్టూడెంట్స్ కి ఓజోన్ పొర ప్రాముఖ్యత పట్ల అవగాహన కల్పించారు.

### గౌసియా బేగంకు అభినందన

పాలకుర్తి వాణి, జనగామ ప్రతినిధి : పర్యావరణ పరిరక్షణకు జిల్లా బ్రాండ్ అంబాసిడర్ గా జిసిడిఓ గౌసియా బేగంను నియమిస్తూ తెలంగాణ రాష్ట్ర హరితదల డైరెక్టర్ WC ప్రసన్నకుమార్ నియమకపత్రాన్ని జారిచేయడాన్ని స్వాగతిస్తు ఇంచార్జి కలెక్టర్ పింకేష్ కుమార్ కుమార్ గౌసియా బేగంను అభినందించారు.

## 'టెట్'పై ఇన్ సర్వీస్ టీచర్లకు రక్షణ కల్పించాలి

■ **విద్యాహక్కు చట్టం సెక్షన్ 23 సవరించాలి**

■ **టిపిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు ఇమ్మడి అశోక్**



**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** సుప్రీంకోర్టు ఈనెల 1వ తేదీన ఐదేళ్ల పైబడి సర్వీసు ఉన్న టీచర్లందరూ రెండేళ్లలో ఉపాధ్యాయ అర్హత పరీక్ష 'టెట్' తప్పనిసరిగా ఉత్తీర్ణులు కావాలని లేదంటే ఉద్యోగాన్ని వదులుకోవాలని ఆదేశిస్తూ ఇచ్చిన తీర్పు నుంచి సీనియర్ ఉపాధ్యాయులకు రక్షణ కల్పించాలని టిపిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు ఇమ్మడి అశోక్ తెలిపారు. విద్యాహక్కు చట్టం సెక్షన్ 23 ను సవరించాలని,అదేవిధంగా టెట్ సిలబస్, అర్హత ప్రమాణాలను శాస్త్రీయంగా ఎన్సిటిఈ సవరించాలని.ఉపాధ్యాయు లు అప్డేట్ కావడానికి తాము వ్యతిరేకం కాదు, అయితే 2010 ఆగస్టు 23 కంటే ముందు నియామకమైన టీచర్లకు టేట్ మినహాయింపు ఇచ్చినట్లు రాష్ట్ర ప్రభుత్వం గతంలో ప్రకటించింది.15 ఏళ్ల తర్వాత హఠాత్తుగా రెండేళ్లలో పరీక్ష పాస్ కావాలంటే సీనియర్ టీచర్లు ఆందోళన చెందుతున్నారు.ఈ కారణంగా ఏర్పడే సంక్షోభాన్ని నివారించడానికి తక్షణమే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సుప్రీంకోర్టులో రివ్యూ పిటిషన్లు దాఖలు చేయాలి. ఈ రెండేళ్ల కాలంలో వీలైనంత ఎక్కువసార్లు టెట్ నిర్వహించి అవసరమైన ఉపాధ్యాయులందరూ ఉత్తీర్ణులవుటకు అవకాశం కల్పించాలని కోరారు.

## ప్రతీ రైతుకు యూరియా అందించాలి : కలెక్టర్

**పాలకుర్తి వాణి, మహబూబాబాద్ :** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయలను మంగళవారం జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ పరిశీలించారు. మరిపెడ మండలంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం యూరియా పంపిణీ కేంద్రాన్ని సందర్శించి సరఫరా చేస్తున్న ప్రక్రియను పారదర్శకంగా ప్రతి ఒక రైతుకు అందే విధంగా ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే, మరిపెడ మండలంలో గిరిపురంలో ఉన్న కేజీబీవీ వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. హాస్టల్లోని డైనింగ్ హాల్, స్టోర్ గది, కిచెన్ షెడ్, పరిసరాలను పరిశీలించారు. కలెక్టర్ వెంట మండల ప్రత్యేక అధికారి డాక్టర్ కిరణ్ కుమార్, వ్యవసాయ శాఖ ఏడిఏ విజయ్ చందర్, స్థానిక తహసిల్దార్ కృష్ణవేణి తదితరులు ఉన్నారు. అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, ప్రాథమిక సహకార వ్యవసాయ సొసైటీ నరసింహులపేట, పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నరసింహులపేటను సందర్శించారు.



## ఏకలవ్య విగ్రహ శంకుస్థాపన

**పాలకుర్తి వాణి, పాలకుర్తి:** పాలకుర్తి మండల కేంద్రంలో బస్టాండ్ సమీపంలో గాంధీ విగ్రహం ఎదురుగా ఆదివాసి ఎరుకల మన్యం వీరుడు, గురువు లేకుండానే విద్యనభ్యసించి విల్లంబులు ఎక్కుపెట్టి గురి తప్పకుండా బాణాలు విడిచిన విలువిద్య కారుడు ఏకలవ్యుని విగ్రహ ఏర్పాటుకు శంకుస్థాపన నిర్వహించారు. ఎరుకల రాష్ట్ర అధ్యక్షులు దేవరాయ సాయిలు పాల్గొని మాట్లాడుతూ.. మహా భారతంలో ఏకలవ్య చరిత్ర కలిగిన మహా వీరుని విగ్రహం ఏర్పాటు చేయడం చాలా అభినందనీయం అన్నారు. ఏకలవ్య విగ్రహావిష్కరణకు రాష్ట్ర నలుమూలల నుండి పెద్ద ఎత్తున ఆదివాసి ఏరుకలు వచ్చి విజయవంతం చేయడానికి ప్రతి ఒక్కరం బాధ్యత వహించాలని పిలుపునిచ్చారు. బహుజన కులాల ఐక్యవేదిక రాష్ట్ర కన్వీనర్ గుమ్మడి రాజుల సాంబయ్య మాట్లాడుతూ.. ఏకలవ్య విగ్రహం ఆవిష్కరణ చేసే ప్రయత్నం చాలా శుభ పరిణామమని తెలియజేశారు. వై హెచ్ పి ఎస్ నాయకులు అంగిడి సోమ నరసయ్య, దేవసాని సురేష్ ఎరుకల మండల అధ్యక్షులు పాలకుర్తి, అంగిడి కృష్ణ, ఎరుకల పందుల పెంపకం దారుల వ్యాపారల పోరాట సమితి మండల అధ్యక్షులు, నడిగడ్డ యాకయ్య, ఎరుకల మహబూబాబాద్ జిల్లా నాయకులు అంగిడి రామచందర్ (బుజ్జి), మాదాపురం వెంకటయ్య, ఎరుకల దేవరుప్పుల మండల నాయకులు దేవసాని సురేష్, ఎరుకల యువజన నాయకుడు రాజు, ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

## నేడు కలెక్టర్ కార్యాలయంలో జాతీయ పథకం ఆవిష్కరణ

**హాజరుకానున్న ఆలేరు ఎమ్మెల్యే, బిర్లా ఐలయ్య**

**పాలకుర్తి వాణి, జనగామ ప్రతినిధి :** ఈనెల 17వ తేదీ బుధవారం ఉదయం 10 గంటలకు జనగామ కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించే తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా ఆలేరు ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఈ కార్యక్రమంలో పాల్గొంటారని జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ తెలిపారు.అనంతరం జాతీయ పతాకాన్ని ఎగురవేస్తారని తెలిపారు.

## ఆర్టీవో రూల్స్ పాటించాలి

**పాలకుర్తి వాణి, దేవరుప్పుల :** జనగామ జిల్లాదేవరుప్పుల మండలకేంద్రంలోని జనగామసూర్యాపేట ప్రధాన రహదారిలోని ఆర్టీసీ చౌరస్తా ప్రాంగణంలో పోలీస్ కంట్రోల్ రూం ఏరియాలో ట్రైయిని మోటార్ వెహికల్ ఇన్ స్పెక్టర్ లు (ఎంవిఐ) సంపత్ గౌడ్, మహేష్ గౌడ్ ఆధ్వర్యంలో మంగళవారం తనిఖీలు చేపట్టారు.ఆర్టివో నియమ నిబంధనలు పాటించకుండా రోడ్డెక్కిన ప్రతీ వాహనంపై కేసు నమోదు చేస్తామని వారు తెలిపారు.



Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph : **9866366702**, RNI: TGTEL/25/A2341